09032025-DIS-08_Layout 1 3/9/2025 4:19 AM Page 1

'వేదిక' పేజీ కోసం సమకాలీన అంశాలపై వ్యాసాలను ఈ చిరునామాకు పంపించండి. మీ వ్యాసం 700 పదాలకు మించకుండా ఉండాలి.
చిరునామా: 8-2-603, 1/7,8,9 కృష్ణాపురం, రోడ్ నం.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
e-mail: editpage@ntnews.com

విష సంస్కృతి

రగులుతుంది రైతు గుండె
నిప్పు కణిక లాగ
పొగిలి పొగిలి ఏడుస్తుంది

పల్లె పల్లె విలవిలా
పాలకుల ప్రల్లదనానికి
రైతుగుండె విలపిస్తుంది
పచ్చని పైరులను విస్మరించి
చిచ్చుపెట్టు పాలకులకు
నిరుపేదల ఉసురు తగిలి
కొట్టుకుపోదా ఈ
అధికారుల దౌర్జన్యం
పల్లె జనం రోదనలో
అమాయకుల ఆక్రందనలు

అక్రమ కేసులతో
పేదోళ్లను చెరబట్టే
నల్లదొరల దౌర్జన్యపు
విష సంస్కృతి ఎంతకాలం?
ఇంకెంతకాలం?

డి.సురేందర్
94413 72661

రాహుల్.. మీ రేవంత్ కోవర్టు కాదా?

'గొంగట్లో కూర్చొని భోజనం చేస్తూ వెంట్రుకలు ఏరుకున్నట్టు'.. చుట్టూ కోవర్టులను పెట్టుకొని కాంగ్రెస్ పార్టీలో బీజేపీ కోవర్టులున్నారని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత గుజరాత్‌లో చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చకు దారితీస్తున్నాయి. నిజానికి రాహుల్‌గాంధీ గుజరాత్ గడ్డపై ఆ వ్యాఖ్యలెందుకు చేసిండు? ఆ కామెంట్లు ఒక్క గుజరాత్‌కే పరిమితమా? లేక కాంగ్రెస్ పార్టీలో దేశమంతటా బీజేపీ కోవర్టులు, కట్టప్పలున్నారా అనే చర్చ జరుగుతున్నది. జీ-8 గ్రూపు ముందు, తర్వాత నుంచి కాంగ్రెస్ పార్టీలో కోవర్టులకేం కొదవేలేదు. కాకపోతే ఆయన ఓ ఎల్‌వోపీ లీడర్ హోదాలో చేసిన వ్యాఖ్యలు తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఒకింత చర్చకు దారితీస్తున్నాయి.

గోసుల శ్రీనివాస్ యాదవ్

చేతులు కాలినంక ఆకులు పట్టుకుంటే ఏం లాభం. కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా దశ దిశ కోల్పోయి ఒంటరవుతున్న సందర్భంలో ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ గుజరాత్ గడ్డకెళ్తే గానీ కాంగ్రెస్ పార్టీలో బీజేపీ కోవర్టులున్నరనే నిజాన్ని తెలుసుకోలేకపోయారట! కాంగ్రెస్‌లో ఉంటూ బీజేపీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలను, నేతలను గుర్తించాల్సిన అవసరం ఉన్నదన్న రాహుల్ వ్యాఖ్యలపై దేశవ్యాప్త చర్చ జరుగాల్సిందే. గుజరాత్‌లో సగం మందికిపైగా కాంగ్రెస్ నాయకులు బీజేపీకి బీ-టీమ్‌గా పనిచేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. అలాంటి వారినందరినీ గేలం వేసి పట్టుకుని మరీ బయటకు పంపేస్తానని రాహుల్ హెచ్చరించారు. అయితే కోవర్టులను అందలమెక్కించి కాంగ్రెస్ పార్టీలో బీజేపీ కోవర్టులున్నారన్న ఆయన వ్యాఖ్యలను పరిపక్వత లేనివిగా చూడాలి. పార్టీ బాధ్యతలు చేపట్టే ధైర్యం లేక పార్టీని వెంటిలేటర్‌పై నడిపిస్తున్న రాహుల్‌గాంధీ తెలంగాణ సీఎంతో ఎందుకు ఎడం పాటిస్తున్నారో స్పష్టం చేయాల్సి ఉంటుంది. బీజేపీ కోవర్టులు ఒక్క గుజరాత్‌లోనే కాదు.. తెలంగాణలోనూ, అందునా స్వయంగా ఓ సీఎం స్థాయిలో ఉన్నారనే బహిరంగ రహస్యం రాహుల్‌కు తెలియనిది కాదు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో పదేండ్ల తర్వాత అనేక అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ముఖ్యమంత్రి ఎంపికలో చారిత్రక తప్పిదం చేసింది.

> **కనీసం మంత్రిగా అనుభవం లేకపోవడం, రాష్ట్రంలోని మిగతా సీనియర్ నాయకులను కాదని ఓటుకు నోటు కేసులో చిక్కుకున్న రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోపెట్టడం ఆ పార్టీ చేసిన అతి పెద్ద తప్పిదం. పాలనలో అనుభవం లేకపోవడంతో హైదరాబాద్‌లో హైడ్రా, మూసీ సుందరీకరణ పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి ఆర్థిక విధ్వంసానికి ఒడిగట్టి చరిత్రలో కాంగ్రెస్ పార్టీ పేరెత్తకుండా చేస్తున్నారు.**

ఇక పదేండ్లు ప్రజలకు చేరువైన ప్రజాపథకాలను అటకెక్కించారు. రైతుబంధు ఆపేయడం, రుణమాఫీ సరిగ్గా చేయకపోవడం, విద్యార్థుల ఆకలి చావులు, హాస్టళ్లలో మోగుతున్న విషాహారపు మరణ మృదంగాలు, రైతుల ఆత్మహత్యలు, నేత, గీత కార్మికుల చావులు, ఫీజు రీయింబర్స్‌మెంట్, విదేశీ విద్యానిధి, కేసీఆర్ కిట్, దళితబంధు, బీసీ బంధు.. ఇలా చెప్పుకుంటూ పోతే గతంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రతీ పథకాన్ని రద్దు చేసి ఆ పార్టీ, ప్రభుత్వం ప్రజలకు దూరమైంది.

కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తున్నారు సరే, మరి కాంగ్రెస్ మార్కు, రేవంత్ మార్కు పథకాలేమైనా కొత్తగా రాష్ట్రంలో పురుడు పోసుకున్నాయా అంటే అదీ లేదు అరకొరగా ఒక్క ఫ్రీ బస్సు తప్ప. ఆరు గ్యారెంటీలు, 420 హామీల వైఫల్యాలతో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు చీదరించుకుంటున్నారన్నది బహిరంగ రహస్యం.

ఇక రేవంత్‌రెడ్డి సీఎంగా అలా బాధ్యతలు స్వీకరించగానే ఇలా నేను ఎప్పుడూ ఆర్‌ఎస్‌ఎస్ తాలుకూ మనిషిని, ఏబీవీపీలో పనిచేసిన అనుభవం, చంద్రబాబు దగ్గరి శిష్యరికపు పరిచయాలతో మోదీకి, బీజేపీకి క్రమేపీ దగ్గరైన సీఎం రేవంత్ తెలంగాణలో బీజేపీ ఎజెండానే అమలు పరుస్తున్నారు. ఇందులో భాగంగా కాంగ్రెస్‌కు, రాహుల్‌గాంధీకి, సీనియర్లకు వ్యతిరేకంగా అనేక చర్యలకు ఒడిగట్టారని పార్టీ వర్గాలే చెప్తుంటాయి. రాహుల్‌గాంధీ నిండు పార్లమెంట్‌లో అదానీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్న సందర్భంలో అదానీతో ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులకు ఆహ్వానించడం, దావోస్‌లోఆయన పెట్టుబడులు స్వీకరించడం బీజేపీలో, కాంగ్రెస్‌లో ఒకింత చర్చకు దారితీసింది. అంతేకాదు ఓ అడుగు ముందరేసి ఓ పెద్ద భూమి కొనుగోలు ఒప్పందం నిమిత్తం అదానీ స్వయంగా హైదరాబాద్ కొచ్చి సీఎం రేవంత్‌ను కలిసి వెళ్లిన వాస్తవాన్ని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫొటోలతో సహ బయటపెట్టారు. అదానీతో రేవంత్ దోస్తానీ అంశంతో రాహుల్‌గాంధీ నొచ్చుకున్నారని ఆ పార్టీ నేతలే చెప్తున్నారు.

రాహుల్‌గాంధీ మొట్టికాయలు వేస్తే తప్ప అదానీ ఇచ్చిన రూ. 100 కోట్ల విరాళం వెనక్కి ఇవ్వలేదు. రాజ్యాంగం చేతపట్టుకొని పార్లమెంట్‌లో రాహుల్ హడావుడి చేస్తుంటే ఇక్కడ రేవంత్ ఆయన అభీష్టానికి వ్యతిరేకంగా పది మంది బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలకు కాంగ్రెస్ కండువాలు కప్పారు. ఒక దశలో మంత్రివర్గ విస్తరణలో కొత్తగా వచ్చిన వారికి క్యాబినెట్ అవకాశాలు ఇస్తా అంటే సీనియర్లు రాహుల్‌కు చెప్పి అడ్డుకోవాల్సిన పరిస్థితులేర్పడ్డాయి. ఇక రాహుల్‌కు ప్రీతిపాత్రమైన కులగణన అంశాన్ని కూడా బీజేపీ, మోదీ డైరెక్షన్‌లో సీఎం రేవంత్ నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించారన్న అపవాదు ఉన్నది. 2014లో అప్పటి సీఎం కేసీఆర్ ఒక్క పిలుపుతో సమగ్ర కుటుంబ సర్వేకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ ప్రజలు కదిలొచ్చి వారి వివరాలను 24 గంటల్లో నమోదు చేసుకొని చరిత్ర సృష్టించారు. కానీ, తెలంగాణలో 55 రోజుల పాటు నిర్వహించిన సమగ్ర సర్వేకు సీఎం పిలుపునివ్వకపోగా ఒక్క సమీక్ష నిర్వహించలేదు. ఫలితంగా ఆ లెక్కలు తప్పుల తడక అని రూఢీ అయి సొంత పార్టీ నేతలే వాటిని చిత్తు కాగితాలుగా పోల్చి కాలబెట్టిన దుస్థితి. ఇది కూడా మోదీ ఎజెండాలో భాగంగా రేవంత్ అమలు చేశారని ఆ పార్టీ ఇంటెలిజెన్స్ సమాచారం. సీఎంగా రేవంత్ ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం 38 సార్లు ఢిల్లీకి వెళ్లి నాలుగు సార్లు అధికారికంగా ప్రధాని మోదీని కలిశారు. కేంద్ర మంత్రులందరినీ ఆలింగనం చేసుకున్నా రాష్ర్టానికి పైసా నిధులు తేలేకపోయారు. ఇటీవల ప్రధాని మోదీతో జరిపిన భేటీలో దాదాపు 40 నిమిషాలు ఏకాంతంగా గడిపారని వార్తలొచ్చాయి. ఓ పక్క తెలంగాణలో మండలి ఎన్నికలు హోరాహోరీగా జరుగుతుంటే కరీంనగర్ వెళ్లి కాంగ్రెస్ అభ్యర్థి ఓడినా, గెలిచినా ఫర్వాలేదని చెప్పిన తెల్లారే ఢిల్లీలో ప్రధాని మోదీతో భేటీ దేనికి సంకేతం? బీజేపీ రెండు స్థానాలు గెలిచేలా పరోక్షంగా ఉపకారం చేయడం ద్వారా సీఎం ఏం చెప్పదలుచుకున్నరు ? రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ రెండూ జాతీయ పార్టీలేనని, 38 మంది ఎమ్మెల్యేలతో 38 శాతం ఓటింగ్‌తో బలంగా ఉన్న బీఆర్‌ఎస్ ఇక ఉండదని రేవంత్‌రెడ్డి, బీజేపీ నేతలు పదే పదే ఎందుకు మాట్లాడాల్సి వస్తున్నది? బీజేపీ నేతల కనుసన్నల్లో బీఆర్‌ఎస్ నేతలపై అక్రమ కేసులు, అరెస్టులు ఎందుకు చేయాల్సి వస్తున్నదో రాహుల్ తెలుసుకొని మసులుకోవాలి. 2014లోనే రూ.50 లక్షలతో ప్రజా ప్రభుత్వాన్ని కూల్చేయాలని అడ్డంగా దొరికిన రేవంత్ ఇవాళ ఢిల్లీకి మూటలు పంపితే పంపవచ్చును గాక, ఇటీవల ఎన్నికలకు ఫండింగ్ ఇస్తే ఇవ్వవచ్చు గాక, ఇక్కడ రియల్టర్లను కొట్టి ఢిల్లీ పెద్దలకు ముడుపుల రూపంలో పంపుతున్న ఆయన నైజంపై రాహుల్ ఇప్పటికైనా దృష్టి పెట్టాలి. ఇటీవలే నియమితులైన కాంగ్రెస్ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్‌కు ఇక్కడి అంశాలు అప్పుడే అర్థమై ఉండవచ్చును. అందుకే కాంగ్రెస్ పార్టీలో బీజేపీ కోవర్టులున్నారన్నది నిజం. కాకపోతే ఏకంగా సీఎంలే కోవర్టులుగా మారితే ఆ పార్టీని దేవుడు కూడా కాపాడలేడు. 'ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టలేడ'న్న నిజాన్ని తెలుసుకొని రాహుల్‌గాంధీ మసులుకోవాలి.

(వ్యాసకర్త: చైర్మన్, టీ — కేసీఆర్ సెంటర్, తెలంగాణ నాలెడ్జ్ క్రియేషన్ రీసెర్చ్ సెంటర్)

తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం పోరాడి తెచ్చుకున్న స్వరాష్ట్రంలో నేడు ప్రజాస్వామ్యం నవ్వుల పాలవుతున్నది. ఎన్నికలకు ముందు ఇచ్చిన భారీ హామీలను అమలుచేయడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి కనిపించడం లేదు. పాలనలో అనుభవం లేదు. అధికారంలో స్థిరత్వం లేదు. నైతిక విలువలు అసలే లేవు. పాత పథకాలు అమలు చేయాలంటే అహం అడ్డం వస్తున్నది.

కేసీఆర్ నువ్వే మమ్మల్ని రక్షించాలి

నరేష్ మైనాల

తెలంగాణ రాష్ర్టాన్ని అభివృద్ధిపథంలో నడిపించిన పథకాలన్నీ కేసీఆర్ ముద్రతో వెలుగొందినవే. రైతుబంధు, కల్యాణలక్ష్మి, ఆసరా పెన్షన్లు, దళితబంధు, మిషన్ భగీరథ ఇవన్నీ తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే పథకాలు. కానీ, ఇవి అమలుచేస్తే కేసీఆర్‌కు పేరొస్తుందని ప్రభుత్వం భావిస్తున్నది. ఆ అహమే ఈ ప్రభుత్వానికి అడ్డంకిగా మారింది. కొత్త పథకాలు అమలు చేసే తెలివి ఈ ప్రభుత్వానికి లేదు. పాలన అంటే పాత ప్రభుత్వాన్ని విమర్శించడం కాదు. ప్రజా సమస్యలు తీర్చడం. అవసరమైన కొత్త పథకాలను అమలు చేయడం. కానీ, ఈ ప్రభుత్వ పాలనలో సృజనాత్మకత లేకుండా పాత పథకాలను నిలిపివేయడం తప్ప మరో పనేదీ చేయడం లేదు.

ప్రతిపక్షంలో ఉన్న ఒక్కొక్కరు ఒక్కో కేసీఆర్‌లా కనిపిస్తున్నారు. హరీశ్‌రావు, కేటీఆర్, కవిత ఇలా బీఆర్‌ఎస్ నేతలు ప్రతి ఒక్కరూ కేసీఆర్‌లా విజృంభిస్తున్నారు. ప్రభుత్వం నుంచి మాత్రం ఒక్క మేధావీ కనిపించడం లేదు. ఒక్క రోజు కూడా మంత్రిగా పనిచేయని రేవంత్‌రెడ్డి ఏకంగా ముఖ్యమంత్రి పదవిలో కూర్చోవడం తెలంగాణ ప్రజల దురదృష్టం. సీనియర్ నేతల అభిప్రాయాన్ని ఆయన లెక్కచేయరు. సహచర మంత్రులకు గౌరవం లేదు. అధిష్ఠానం నుంచి గట్టి మద్దతు లేదు. పాలన ఎలా చేయాలో తెలియదు. పక్కనే ఉన్న కేసీఆర్‌ను అడిగేందుకు ధైర్యం రావడం లేదు. మాట్లాడితే బూతులు. ప్రజా సమస్యలను దాటవేసేందుకు డైవర్షన్ పాలిటిక్స్. ఇవి తప్ప ఈ ప్రభుత్వంలో ఇంకేమీ లేవు.

తెలంగాణకు కావాల్సింది కేసీఆర్ లాంటి మేధావి పాలన. ప్రస్తుతం రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలకు ఒకే ఒక్క పరిష్కారం కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావడం. రాష్ర్టాన్ని అణువణువునా అర్థం చేసుకున్న కేసీఆర్ అభివృద్ధిని తన ఊపిరిగా మార్చుకున్నారు. తెలంగాణ గర్వించదగిన నేత ఆయన. ప్రస్తుత ప్రభుత్వానికి ప్రతిపక్షాల విమర్శలను తట్టుకునే ధైర్యం లేదు. ప్రజా సమస్యలను పరిష్కరించాలన్న చిత్తశుద్ధి లేదు. అందుకే ఇప్పుడు తెలంగాణలోని ప్రతి గుండె కేసీఆర్‌ను కోరుకుంటున్నది. తమను రక్షించాలని వేడుకొంటున్నది.

(వ్యాసకర్త: బీఆర్‌ఎస్ యూత్ లీడర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు)

రాష్ట్రం 'అవినీతి' మయం

'చెట్టొకటైతే.. విత్తొకటైతదా?' అన్నట్టు.. సూట్‌కేసులు మోసిన ఘన చరిత్ర ఉన్న మన ముఖ్యమంత్రి పాలనలో అధికారులు (కొందరు మినహా) కూడా అలాగే ఉంటారు కానీ, ఆదర్శవంతంగా ఉంటారా? అందుకే వారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని అనుసరిస్తున్నారు. ఆయన బాటలో నడుస్తున్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని సంచులు మోస్తున్నారు.

షేక్ పారేజ్ మొహియుద్దీన్
9666174738

గ్రామస్థాయిలో ఉండే చిన్న చిన్న ఉద్యోగులు మొదలుకొని జిల్లా యంత్రాంగాన్ని నడిపే కలెక్టర్ల వరకు అవినీతిలో జలకాలాడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే ఎంతోమంది అవినీతి అధికారులు ఏసీబీకి పట్టుపడగా.. తాజాగా హైదరాబాద్ సమీపంలో ఉండే ఓ జిల్లా కలెక్టర్ తన తండ్రిని అడ్డుపెట్టుకొని భూ దందాలు చేస్తున్నారని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. రాష్ట్ర పాలనా యంత్రాంగంలో కీలకపాత్ర పోషించే జిల్లా స్థాయి ఉన్నతాధికారే అవినీతితో అంటకాగుతున్నారంటే రాష్ట్రంలోని మొత్తం పరిస్థితి ఎలా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. అయితే, అవినీతికి అడ్డుకట్ట వేయాల్సిన ప్రభుత్వమే అవినీతిని పెంచి పోషిస్తుండటంతోనే ఈ పరిస్థితి దాపురించిందని బల్లగుద్ది మరి చెప్పవచ్చు.

> **కాంగ్రెస్ అంటేనే అవినీతికి కేరాఫ్ అడ్రస్. స్కాములకు పర్మినెంట్ అడ్రస్. అందుకే ప్రజలు ఆ పార్టీని 'స్కాంగ్రెస్' అనే ముద్దుపేరుతో పిలుచుకుంటారు కూడా. ఏ ఫర్ ఆదర్శ్, బీ ఫర్ బోఫోర్స్, సీ ఫర్ కామన్వెల్త్ స్కాం.. ఇలా చెప్పుకొంటూ పోతే ఎన్నో స్కాములు చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. గాలిలో 2జీ స్పెక్ట్రం, భూమిపై ఎమ్మార్ ప్రాపర్టీస్ స్కాం, నీటిలో ఏలేశ్వరం, ప్రాణహిత- చేవెళ్ల మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు, ఆకాశంలో వెస్ట్‌ల్యాండ్ హెలికాప్టర్ స్కాం.. ఇలా పంచభూతాలను సైతం వదలకుండా స్కాములు చేసిన ఘనాపాటీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు.**

స్కాములు చేయడంలో పీహెచ్‌డీలు, ఎంఫిల్‌లు చేసిన కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో అవినీతికి పర్యాయపదం లాంటి రేవంత్‌రెడ్డి తోడయ్యారు. ఆయన అధికారం చేపట్టినప్పటి నుంచి రాష్ట్రంలో అవినీతిని ఆప వశం లేకుండాపోతున్నది.

> **ఒక సభలో ప్రసంగిస్తూ స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలెక్టర్‌లు తప్పులు చేస్తున్నారన్నారు. తాము ఒక తప్పు చేద్దామని చెప్తే కలెక్టర్లు రెండు మూడు చేద్దామని సూచిస్తున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలే రాష్ట్రంలో అవినీతి వేళ్లూనుకొనిపోయిందనడానికి సాక్ష్యంగా చెప్పవచ్చు. పైసా ముట్టజెప్పనిదే రేవంత్‌రెడ్డి పాలనలో ఒక్క పని కూడా జరగడం లేదు.**

కాంట్రాక్టర్ల నుంచి రిటైర్డ్ ఉద్యోగుల వరకు.. ప్రజాప్రతినిధులు, అధికారుల చేతులు తడపాల్సిందే. మంత్రులు ఒక్కో పనికి ఒక్కో విధంగా కమీషన్ వసూలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కమీషన్ అనే పదానికి బదులుగా 'ఆర్‌ఆర్‌టీ', 'యూఆర్‌టీ' 'బీవీఆర్‌టీ', 'పీపీటీ' అనే ముద్దుపేర్లు కూడా రాష్ట్రంలో చెలామణి అవుతున్నాయంటే అవినీతి ఏ రేంజ్‌లో తొడగొడుతున్నదో మనం అర్థం చేసుకోవచ్చు. మిల్లర్ల నుంచి ఒక రేటు, కాంట్రాక్టులు దక్కాలంటే మరో రేటు, చేసిన పనులకు బిల్లులు మంజూరు కావాలంటే ఇంకో రేటు.. ఆఖరికి హక్కుగా రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ పొందేందుకు కూడా కప్పం కట్టాల్సి వస్తున్నది. ఇక ఇసుక సంగతి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదట్లోనే చీకటి దందాలో ఇసుక రవాణా మొదలైపోయింది. ఆర్థిక వ్యవస్థపై అవగాహన లేని ముఖ్యమంత్రి పాలనలో అడ్మినిస్ట్రేషన్ వ్యవస్థ అథమ స్థాయిలో కూరుకుపోయింది. దీంతో నిధులకు కటకట ఏర్పడుతున్నది.

ఇంకేం... పదేండ్లుగా పైసల మొహం చూడని చిన్నచితకా కాంగ్రెస్ నేతల నుంచి మంత్రివర్యుల వరకు ఇసుకను జల్లెడ పట్టారు. ఓ ఎమ్మెల్యే ఏకంగా తన నియోజకవర్గం నుంచి వెళ్తున్న స్క్రాప్ లారీల నుంచి కమీషన్ దండుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. ఇలా చెప్పుకుంటూపోతే అధికార పార్టీ నేతల ఆగడాలకు అంతేలేదు.. ఒక్కొక్కరిది ఒక్కో అవినీతి కథ. అధికార పార్టీ నేతలను గాడిలో పెడతారని, అవినీతికి అడ్డుకట్ట వేస్తారని ప్రత్యేకంగా నియమించిన రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల మాజీ ఇంచార్జ్ అవినీతిలో వీళ్లను మించిపోయారని వార్తలు వస్తున్నాయి. అయితే, ఈ వ్యాసం రాసే సమయానికి టీవీలో స్క్రోలింగ్ వస్తున్నది. 'చేసిన పనులకు బిల్లులు చెల్లించమంటే.. సచివాలయం అధికారులు 20 శాతం కమిషన్ అడుగుతున్నారు' అని చిన్న చిన్న కాంట్రాక్టర్లు ఆందోళన చేయడం గమనార్హం.

పాలకులే అవినీతికి అంటకాగుతుంటే.. రాజ్యాధినేతలే అవినీతిని పరాకాష్ఠకు తీసుకెళ్తుంటే పాపం ప్రభుత్వ అధికారులు మాత్రం బల్లల కింద చేతులు చాపకుండా ఉంటారా? 'తిలాపాపం తలా పిడికెడు' అన్నట్టు ఎవరి స్థాయికి తగ్గట్టు వాళ్లు పేద ప్రజల రక్తాన్ని జలగల్లా పీలుస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటినుంచి ప్రధాన మీడియాలో కానీ, సోషల్ మీడియాలో కానీ 'ఏసీబీ వలలో చిక్కిన మరో అవినీతి చేప' అనే వార్త లేకుండా పొద్దు గడవడం లేదు. వీళ్లంతా పట్టుబడ్డ అధికారులు మాత్రమే. పట్టుబడకుండా తప్పించుకు తిరుగుతున్న అవినీతి చేపలు, కాదు కాదు తిమింగలాలు ఇంకెన్నో...

---

140 కోట్లకుపైగా జనాభాతో ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా అవతరించిన భారత్‌లో దాదాపు 100 కోట్ల మంది తమ సంతోషం కోసం అవసరమైన వస్తువులను కొనుగోలు చేయలేకపోతున్నారట. తమ సరదాలు తీర్చుకునేందుకు అవసరమైన కొనుగోలు శక్తిలేక రాజీ పడిపోతున్నారట. దేశంలోని మొత్తం జనాభాలో అతి కొద్దిమంది మాత్రమే అంటే 13-14 కోట్ల మందికి మాత్రమే ప్రాథమిక అవసరాలకు మించి ఖర్చు చేసే శక్తి ఉన్నట్టు 'బ్లూమ్ వెంచర్స్' నివేదిక వెల్లడించింది.

పైసల్లేవు!

నిజానికి దేశ జీడీపీ ఎక్కువగా వినియోగదారులు చేసే వ్యయంపైనే ఆధారపడి ఉంది. దేశంలో 'వినియోగ తరగతి' దాదాపు 14 కోట్ల వరకు ఉంటుంది. చాలావరకు స్టార్టప్ కంపెనీలకు వీరే ముడిసరుకు. మిగతా 30 కోట్ల మందిని 'ఎదుగుతున్న' లేదంటే 'వర్ధమాన' వినియోగదారులుగా పేర్కొనవచ్చు. డిజిటల్ చెల్లింపుల సౌలభ్యం కారణంగా వీరు ఎక్కువగా ఖర్చు చేస్తున్నారు. అయినప్పటికీ వీరు అప్రమత్తంగానే ఉంటారు. వీరు భారీ వినియోగదారులే అయినప్పటికీ చెల్లింపుల విషయంలో అయిష్టంగానే ఉంటారు. వీరు ఎక్కువగా ఓటీటీ, మీడియా, గేమింగ్, ఎడ్‌టెక్, లెండింగ్ వంటివి వీరి (వర్ధమాన వినియోగదారులు) మార్కెట్లు. యూపీఐ, ఆటోపేలను అన్‌లాక్ చేసి చిన్న చిన్న టికెట్లను కూడా వీరు కొనుగోలు చేస్తుంటారు. కానీ, దేశంలోని 100 కోట్ల మంది భారతీయులకు మాత్రం ప్రాథమిక అవసరాలకు మించి కొనుగోలు చేసే శక్తి లేదు. భారత వినియోగదారుల మార్కెట్ విస్తృతం కావడం లేదు. ప్రస్తుతం ఉన్న కొనుగోలుదారులే తప్ప మార్కెట్లోకి కొత్త వినియోగదారులు రావడం లేదని నివేదిక పేర్కొన్నది. అంటే, దేశంలో ధనవంతుల సంఖ్య పెరగడం లేదు కానీ, వారు మరింత సంపన్నులుగా మారుతున్నారు.

> **ఈ మార్పు వ్యాపార ధోరణులను ప్రభావితం చేస్తున్నది. ముఖ్యంగా వినియోగదారులను 'ప్రీమియమైజేషన్' వైపు మళ్లించింది. అంటే కంపెనీలు క్రమంగా మాస్ మార్కెట్ గూడ్స్‌పై కాకుండా హైఎండ్, అత్యంత ఖరీదైన వస్తువులను సంపన్నులకు విక్రయించడంపై దృష్టి సారించాయి. బడ్జెట్ ఫ్రెండ్లీ ఉత్పత్తుల విక్రయాల్లో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న వేళ లగ్జరీ ఇండ్లు, ఖరీదైన స్మార్ట్‌ఫోన్ల విక్రయాలు ఊపందుకోవడం ఇందుకు నిదర్శనం. ఉదాహరణకు ఐదేండ్ల క్రితం మార్కెట్లో అందుబాటులో ఉన్న ఇండ్లు 40 శాతం ఉండేవి. ఇప్పుడవి 18 శాతానికి పడిపోయాయి.**

బ్రాండెడ్ వస్తువులకు కూడా మార్కెట్లో మెజారిటీ వాటా లభిస్తున్నది. అలాగే, మానసిక ఆనందం కోసం ఖర్చు పెట్టే 'అనుభూతి వ్యయం' కూడా పెరుగుతున్నది. ప్రముఖుల విభావరి (కన్సర్ట్) వంటి వాటికి ఎంత ధర అయినా టికెట్ కొనుగోలు చేసి వెళ్లేందుకు ఇష్టపడుతున్నారు. ఈ ట్రెండ్ ఇటీవల బాగా పెరుగుతున్నది. కొవిడ్ తర్వాత భారత ఆర్థిక వ్యవస్థ రికవరీ 'కే-ఆకారం'లో ఉన్నదన్న దానికి ఈ పరిశోధన ఫలితాలు ఊతమిచ్చాయి. అంటే ధనికులు అభివృద్ధి చెందుతుండగా, పేదలు మాత్రం క్షీణిస్తున్న కొనుగోలు శక్తితో ఇబ్బంది పడుతున్నారు.

నివేదిక చెప్తున్న దాని ప్రకారం టాప్-10 శాతం భారతీయులు జాతీయ ఆదాయంలో 57.7 శాతం వాటా కలిగి ఉన్నారు. 1990లో ఇది 34 శాతంగా ఉండేది. అయితే, దిగువన ఉన్న సగం మంది వాటా 22.2 శాతం నుంచి 15 శాతానికి పడిపోయింది. పొదుపు క్షీణిస్తుండటం, అప్పులు పెరిగిపోతున్న కారణంగా పడిపోతున్న మందగమనంలో ఉన్న కొనుగోలు శక్తి ముమ్ముందు మరింత దారుణంగా తయారయ్యే పరిస్థితి ఉన్నదని నివేదిక పేర్కొన్నది. గతంలో బ్యాంకులు విచ్చలవిడిగా రుణాలు ఇవ్వడంతో వినియోగదారులు చేతికి ఎముక లేనట్టుగా ఖర్చు చేసేవారు. అయితే, ఇప్పుడు భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్‌బీఐ) నిబంధనలను కఠినతరం చేయడంతో డబ్బు పుట్టడం లేదు. ఇది అంతిమంగా కొనుగోళ్లపై ప్రభావం చూపిస్తున్నది. దీర్ఘకాలిక సవాళ్లు అలాగే ఉన్నప్పటికీ సంప్రదాయకంగా వినియోగదారుల డిమాండ్‌కు కీలకమైన మధ్యతరగతి తగ్గిపోతున్నది.

'మార్సెల్లస్ ఇన్వెస్టిమెంట్ మేనేజర్స్' నివేదిక ప్రకారం పన్ను చెల్లించే మధ్యతరగతిలో 50 శాతం మంది గత దశాబ్దకాలంలో వేతన వృద్ధి ఎరిగింది లేదు. భారతీయ కుటుంబాల నికర ఆర్థిక పొదుపు 50 ఏండ్ల కనిష్టానికి పడిపోతున్నదని ఆర్‌బీఐ పదేపదే చెప్తున్నది. కాబట్టి మధ్యతరగతి ఇంటి ఖర్చులతో సంబంధం ఉన్న ఉత్పత్తులు, సేవలు రాబోయే సంవత్సరాల్లో గడ్డు కాలం ఎదుర్కొనే అవకాశం ఉన్నదని నివేదిక వివరించింది. అలాగే, ఆటోమేషన్ కారణంగా వైట్ కాలర్ జాబ్స్‌పైనా కత్తి వేలాడుతున్నదని కూడా నివేదిక పేర్కొన్నది. క్లరికల్, సెక్రెటేరియల్ జాబ్స్‌ను ఇకపై ఏఐ ఆధారిత వ్యవస్థ ఆక్రమిస్తుందని హెచ్చరించింది. అలాగే, మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్లలో సూపర్ వైజర్ ఉద్యోగాలు కూడా తగ్గిపోతాయని వివరించింది. 'ది ఎకనమిక్ సర్వే 2025' కూడా కృత్రిమ మేధ ప్రభావంపై ఇప్పటికే హెచ్చరికలు జారీచేసింది.

-నిఖిల్ ఇనామ్‌దార్, 'బీబీసీ న్యూస్' సౌజన్యంతో..



మతమార్పిడి కేసుల్లో ఉరే సరి

బలవంతపు మత మార్పిళ్లకు పాల్పడే వారికి ఉరిశిక్ష తప్పదు. అమాయక కూతుళ్లపై అఘాయిత్యాలకు తెగబడుతున్న వారికి కూడా ఇదే శిక్ష. అలాంటి వారికి ఈ సమాజంలో జీవించే హక్కు లేదు. మత మార్పిడికి పాల్పడితే మధ్యప్రదేశ్ మత స్వేచ్ఛా చట్టంలో మరణశిక్ష విధించే చట్టాన్ని తీసుకొస్తాం.

-మోహన్ యాదవ్, మధ్యప్రదేశ్ సీఎం